Namasthe Telangana Dt 25/01/14

# మెట్రో పనులు భేష్..

## టాంజానియా ప్రధానమంత్రి, బృందం అభినందన



టాంజానియా ప్రతినిధి బృందంతో మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి

సిటీబ్యూరో, టీమీడియా : హైదరాబాద్ మెట్రో రైలు పనులు సాంకేతికంగా ముందజలో ఉన్నాయని, పనులు కుడా విజయవంతంగా కొనసాగుతున్నాయని టాంజానియా అధికారుల బృందం అభినందించింది. ప్రాజెక్టులో వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అందించేందుకు సహకరించాలని కోరింది. మెట్రో రైలు ప్రాజెక్టుపై అధ్యయనం కోసం వచ్చిన టాంజానియా ప్రధానమంత్రి శాశ్వత కార్యదర్శి జుమ్మన్నే ఏ సాగిని నేతృత్వంలోని హై పవర్ ప్రతినిధి బృందం శుక్రవారం సైఫాబాద్‌లోని హెచ్ఎంఆర్ కార్యాలయంలో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డితో సమావేశమయింది. ఈ సందర్భంగా ఎన్వీఎస్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనులు జరుగుతున్న తీరును బృందానికి వివరించారు. ప్రజా రవాణా కోసమే ఈ ప్రాజెక్టును రూపొందించలేదని, అర్బన్ మల్టీ పర్పస్ ట్రాన్స్‌పోర్ట్ ఈ ప్రాజెక్టును రీ డిజైన్ చేశామని, ఇతర రవాణా వ్యవస్థలతో మెట్రో రైలు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడ్‌లో చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్ట్ అని, ప్రాజెక్ట్ ప్రత్యేకతలను ప్రతినిధి బృందానికి వివరించారు. ట్రాఫిక్ సమస్యను ఎదుర్కోవడానికి ప్రీ కాస్టింట్ పద్ధతిలో నిర్మాణాన్ని కొనసాగిస్తున్నామన్నారు.